అడ్మిషన్ల పర్యవేక్షణకు నోడల్ అధికారులు

వీసీలో వివరాలు తెలిపిన కలెక్టర్ రాహుల్ శర్మ

వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 18: అధునాతన శిక్షణ కేంద్రాల్లో అడ్మిషన్ల ప్రక్రియ పర్యవేక్షణకు డీపీవో, డీఆర్డీవోను ప్రత్యేక నోడల్ అధికారులుగా నియమించామని కలెక్టర్ రాహుల్‌శర్మ ఉపాధి కల్పన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్‌కి వివరించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి ఉపాధి కల్పన శాఖ డైరెక్టర్ కృష్ణఆదిత్యతో కలిసి ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాల్లో అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహణపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీసీలో పాల్గొన్న కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భూపాలపల్లి లో నిర్మిస్తున్న ఆధునిక శిక్షణ కేంద్రం ని ర్మాణం బేస్ మెంట్ స్థాయిలో ఉన్నట్లు తె లిపారు. కాటారంలో కేటాయించిన భూ మి అనువుగా లేదని, నిర్మాణ వ్య యం పెరిగే అవకాశం ఉన్నందున పనులు జరగడంలేదని ప్రత్యామ్నాయ భూమి కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 10వ తరగతి ఆపై విద్యార్హత లు ఉన్న విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుతున్నట్లు చెప్పారు. మ్యానిఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానిఫ్యాక్చరింగ్, ఆర్టిసన్ యుసింగ్ అడ్వాన్స్ డ్ టూల్స్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చ్యువ ల్ వెరిఫైర్ (మెకానికల్), అడ్వాన్స్‌డ్ సీఎ న్సీ మేషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎ ల క్ట్రికల్ వెహికల్ వంటి ఆరు అధునాతన కోర్సులకు అడ్మిషన్లు జరుతున్నట్లు వివరించారు. అర్హులైన అభ్యర్థులు https://iti.telangana.gov.in ద్వారా ఈ నెల 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 8985100563ను సంప్రదించాలన్నారు. వీసీలో అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ జామ్ నాయక్, అధికారులు పాల్గొన్నారు.

నాలుగో రోజు కొనసాగిన వలంటీర్ క్యాంపెయిన్

వలంటీర్స్‌కు వివరిస్తున్న ప్రొఫెసర్ గోవిందర్‌రాజు

వెంకటాపూర్, అక్టోబర్ 18 : మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్పలో నిర్వహిస్తున్న వరల్డ్ హెరిటేజ్ వలంటీర్ ప్రోగ్రాం నాలుగో రోజు కొనసాగింది. వలంటీర్స్, యువ టూరిజం క్లబ్ సభ్యులకు శుక్రవారం ఉదయం రామప్పలో యోగా గురువు రాంబాబు యోగా క్లాసులు నిర్వహించారు. అనంతరం పాలంపేటలోని రైతువేదికలో టూరిజం ప్రొడక్ట్స్ అండ్ ఆర్గనైజేషన్ ఆఫ్ టూరిజంపై ప్రొఫెసర్ గోవిందర్‌రాజు అభివృద్ధి చెందిన ప్రపంచ వారసత్వ కట్టడాలపై వివరించారు. ప్రొఫెసర్ సుదర్శన్‌రావు కాకతీయ రూల్, కల్చరల్, మన వారసత్వం గురించి భారత వారసత్వ గొప్పదనాన్ని ముందు తీసుకెళ్లాల్సిన బాధ్యత వరల్డ్ హెరిటేజ్ వలంటీర్స్, యువ టూరిజం వలంటీర్స్‌పై ఉందని అన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ పాండురంగారావు, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ కుసుమ సూర్యకిరణ్, కాకతీయ హెరిటేజ్ ట్రస్టు సభ్యులు శ్రీధర్‌రావు, శ్రీనివాస్, టూరిజం, పురావస్తుశాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇన్ఫోసిస్ డిజిటల్ విద్యా సదస్సుకు కలెక్టర్

కలెక్టర్‌కు జ్ఞాపికను అందజేస్తున్న నిర్వాహకులు

ములుగురూరల్, అక్టోబర్ 18 : హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలోని ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో హైసా ఆధ్వర్యంలో నిర్వహస్తున్న డిజిటల్ విద్యా సదస్సుకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమశాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్కతో కలిసి ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర పాల్గొన్నారు. కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించి ప్రసంగించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందించడం ఎన్నో సవాళ్లతో కూడుకుందని తెలిపారు. భౌగోళిక ప్రతికూలతలు ఒక కారణమైతే, టీచర్లు వెనుకడుగు వేయడం మరో కారణమన్నారు. ఎంతో కాలంగా వస్తున్న సామాజిక కట్టుబాట్లు మరో కారణమని తెలిపారు. బాలికలను బడికి పంపించడం కంటే ఇంటి పనులు చేయించడానికి ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. తల్లిదండ్రుల ఆర్థిక సామాజిక పరిస్థితులు కూడా విద్య వెనుకబాటుకు కారణమని తెలిపారు.

క్వార్టర్ల కౌన్సెలింగ్‌కు 237 మంది ఉద్యోగులు

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 18: సింగరేణి అధికారులు జీవీటీసీ కార్యాలయంలో నిర్వంచిన క్వార్టర్ల కౌన్సెలింగ్‌కు 237 మంది ఉద్యోగులు హాజరయ్యారు. శుక్రవారం భూపాలపల్లి ఏరియాలో సుభాష్ కాలనీ, 8 ఇంక్లైన్ కాలనీ, రామప్ప కాలనీ, కృష్ణకాలనీ లో ఖాళీగా ఉన్న 169 క్వార్టర్లు సీనియారిటీ ప్రాతిపదికన కౌన్సెలింగ్ ద్వారా కేటాయించారు. 623 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా అందరినీ కౌన్సెలింగ్‌కు పిలవగా 237 మంది మాత్రమే హాజరై 135 క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. 34 క్వార్టర్లు ఖాళీగా మిగిలాయి. కార్యక్రమంలో ఏరియా హౌస్ ఎలాట్‌మెంట్ కమిటీ సభ్యులు ఎస్‌వోటు జీఎం ఎస్ కవీంద్ర, డీజీఎం వీ రవికుమార్, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, అధికారులు గుండు రాజు, డీవైపీఎంలు క్రాంతికుమార్, మురళీ మోహన్, ఏరియా సెక్యూరిటీ అధికారి, అన్ని గనుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
PLOT FOR SALE

★యాదగిరిగుట్ట, వంగపల్లిలో గేటెడ్ కమ్యూనిటీ యందు బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఓపెన్ ప్లాట్లు కలవు. రిసార్ట్స్, స్విమ్మింగ్ పూల్, పార్క్ అన్ని వసతులతో. Contact: 8106340199.
NT-333076

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777961 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 MAHABUBABAD
9182777557 JANGAON
9182777565

కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల ధర్నా

ములుగురూరల్, అక్టోబర్18 : కలెక్టరేట్ ఎదుట శుక్రవారం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు క్రెచ్ సెంటర్ల ఏర్పాటు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ ఇప్పటికే అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా మూడేళ్లలోపు పిల్లలకు టీహెచ్‌ఆర్ ఇస్తున్నారని, మళ్లీ కొత్తగా క్రెచ్ ద్వారా బాలల సంరక్షణ పేరుతో సెంటర్లను ప్రారంభించడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. ములుగు జిల్లాలో 40 సెంటర్లు సెలెక్ట్ చేసి హడావుడిగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని, వెంటనే వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. ధర్నా వద్దకు డీడబ్ల్యూవో శిరీష చేరుకొని అంగన్‌వాడీలతో మాట్లాడారని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మహేందర్‌జీకి వినతిపత్రం అందజేసినట్లు చెప్పారు. ధర్నాలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సరోజన, సమ్మక్క, జమునారాణి, రమాదేవి, ధనలక్ష్మి, సూరమ్మ, సరిత, నర్సమ్మ, రేణుక, పుష్ప, ఇందిర, రాంబాబు, దీప, లక్ష్మీకాంత, రుక్మిణి, వెంకటేశ్వరి ఉన్నారు.

సమాజాభివృద్ధికి కళా ఉత్సవాలు దోహదం

భూపాలపల్లి డీఈవో రాజేందర్

విద్యార్థులకు బహుమతి ప్రదానం చేస్తున్న డీఈవో రాజేందర్

ములుగు రూరల్ : విద్యార్థులతో ఎంఈవో, అధికారులు

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 18 : సమాజ సమగ్రాభివృద్ధికి కళా ఉత్సవాలు దోహదపడుతాయని డీఈవో ఎం రాజేందర్ అన్నారు. శుక్రవారం జిల్లా స్థాయి కళా ఉత్సవ్ -2024 పోటీలు క్వాలిటీ కో-ఆర్డినేటర్ కాగిత లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించగా డీఈవో హాజరై విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఎన్సీఈఆర్టీ, తెలంగాణ సమగ్ర శిక్ష అభియాన్ కలిసి కళా ఉత్సవ్ పేరుతో పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గాత్ర సంగీతంలో ఎన్ వర్షు, వాయిద్య సంగీతంలో ఎం సాత్విక్, నృత్యంలో కే బిందూజ, దృశ్య కళల్లో ఎం జగదీశ్వర్, సంప్రదాయ కథలు చెప్పడంలో సాహెచ్ శివకుమార్, థియేటర్ ఆర్ట్‌లో ఎం రాంచరణ్ జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారన్నారు. వీరు నవంబర్‌లో రాష్ట్ర స్థాయి కళా ఉత్సవాల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ మాచర్ల శ్రీధర్, ఏసీజీ మండల రవీందర్‌రెడ్డి, ప్లానింగ్ కో-ఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్, సీఎంవో సామల రమేశ్, పరీక్షల సహాయకులు కుసుమ కృష్ణమోహన్, న్యాయ నిర్ణేతలు శశిరేఖ, జగతి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన ఎంఈవో

ములుగురూరల్, అక్టోబర్ 18 : కళా ఉత్సవ్ మండల స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఎంఈవో సామాల శ్రీనివాసులు శుక్రవారం ములుగులో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాటలు, నృత్యం, చిత్రలేఖనం, కథ చెప్పడం వంటి అంశాల్లో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి 20 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. నేడు జిల్లా కేంద్రంలో నిర్వహించే కళా ఉత్సవ్ పోటీల్లో విద్యార్థులు పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీఈబీ సెక్రటరీ సూర్యనారాయణ, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ మల్లారెడ్డి, ఎంఎన్‌వో తిరుపతి, న్యాయ నిర్ణేతలు హమీద్, ప్రమీల, లవనిక,ఝాన్సీ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల పంపిణీ

కళా ఉత్సవ్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన బండారుపల్లి మోడల్ పాఠశాల విద్యార్థులకు ప్రిన్సిపాల్ దేవకి ప్యాడ్లు బహుమతిగా అందించారు. తమ పాఠశాలకు చెందిన బన్సీ, ఝాన్సీ, మనస్విక, ప్రసన్నలక్ష్మి, యువరాణి, కావ్యలు వివిధ పోటీల్లో ప్రతిభకనర్పినట్లు తెలిపారు.

మంగపేట హైస్కూల్‌లో..

మంగపేట : మంగపేట హైస్కూల్‌లో శుక్రవారం ఎంఈవో పొదెం మేనక అధ్యక్షతన కళాఉత్సవ్ పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఆరు అంశాలపై ప్రదర్శనలిచ్చారు. న్యాయ నిర్ణేతలు ప్రదర్శనల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేశారు. గ్రూప్ డ్యాన్స్‌లో టీ లిస్సా బృందం(కమలాపురం హైస్కూల్), డ్రామాలో వీ అక్షర బృందం(మంగపేట హైస్కూల్), సోలో డ్యాన్స్ జీ భాస్కర్ (రాజుపేట హైస్కూల్), డ్రాయింగ్, పెయింటింగ్ ఉదయ్ (రాజుపేట హైస్కూల్)కు చెందిన వారు ప్రతిభ కనబరిచగా వీరిని జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కళా ఉత్సవ్‌కు రామన్నగూడెం పాఠశాల టీం ఎంపిక

ఏటూరునాగారం : మండల స్థాయిలో కళా ఉత్సవ్ డాన్స్ పోటీల్లో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన శ్రీలావ్యా టీం ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం కొయ్యడ మల్లయ్య, డ్యాన్స్ మాస్టర్ కోడి వెంకట్ తెలిపారు. విద్యార్థులకు హెచ్ఎంలు వాసం సాంబశివరావు, రంజిత్‌కుమార్, వీరభద్రం తదితరులు అభినందనలు తెలిపారు.

నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 18 : సీఎం సహాయ నిధి నిరుపేదలకు అండగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 52 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.36 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలి

కృష్ణకాలనీ, అక్టోబర్ 18: జిల్లాలోని నిరుద్యోగులు జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి ఆరూరి శ్యామల అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జిల్లా ఉపాధి, కల్పన శాఖ ఆధ్వర్యంలో అపోలో ఫార్మసీలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహించగా శ్యామల హాజరై మాట్లాడారు. జాబ్ మేళాకు 30 మంది నిరుద్యోగులు హాజరు కాగా, 15 మంది ఎంపికైనట్లు చెప్పారు. అపోలో ఫార్మసీ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీ బరాజ్‌కు 82,330 క్యూసెక్కుల వరద

మహాదేవపూర్, అక్టోబర్ 18 : కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన లక్ష్మీ (మేడిగడ్డ) బరాజ్‌కు వరద ప్రవాహం కొనసాగుతోంది. శుక్రవారం ఇన్ ఫ్లో 82,330 క్యూసెక్కులు రాగా, బరాజ్ మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుత వరద ప్రవాహం రివర్ బెడ్ నుంచి సముద్ర మట్టానికి 89.90 మీటర్ల ఎత్తులో ఉంది.

మొదటి దశ చేప పిల్లల పంపిణీ

మహాదేవపూర్, అక్టోబర్ 18 : మొదటి దశ చేప పిల్లల పంపిణీలో భాగంగా శుక్రవారం అధికారులు మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మత్స్యకారులతో కలిసి ఆయా చెరువుల్లో విడుదల చేశారు. మిగతా చేప పిల్లలను రెండో దశలో అందజేయునట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ రమేశ్, మాజీ ఎంపీపీ రాణీబాయి, జీపీ కార్యదర్శులు రమేశ్, మహేశ్, దామోదర్‌రెడ్డి, అంజలి పాల్గొన్నారు.

అధికారులను కలిసిన రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు

ములుగురూరల్, అక్టోబర్ 18 : ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన బాదం ప్రవీణ్ శుక్రవారం అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, సివిల్ సప్లై మేనేజర్ రామ్‌పతి, డీఎస్‌వో సయ్యద్‌పైసల్ హుస్సేన్‌ను కలిసి మొక్కలు అందించారు. ఆయన వెంట అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు పల్లెపాటి సమ్మిరెడ్డి, జనరల్ సెక్రటరీ సహోదర్‌రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమరవెల్లి హరినాథ్, ఉపాధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, అక్కల రఘోత్తం, సంయుక్త కార్యదర్శి దేగల భద్రయ్య, బాయిల్డ్ మిల్లర్స్ శ్రావణ్‌కుమార్, అనిల్‌కుమార్‌కుమార్ ఉన్నారు. అనంతరం సివిల్ సప్లై మేనేజర్ రామ్‌పతి ప్రవీణ్‌ను శాలువాతో సన్మానించారు.

'జ్వరాలతో అప్రమత్తంగా ఉండాలి'

ములుగురూరల్, అక్టోబర్ 18 : జ్వరాలతో అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య ప్రజలకు సూచించారు. జంగాలపల్లిలో శుక్రవారం రాయినిగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రసాద్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించగా డీఎంహెచ్‌వో అప్పయ్య వైద్యాధికారులతో కలిసి గ్రామంలో పర్యటించారు. 686ఇండ్లను బృందాలుగా ఏర్పడి సందర్శించి 2,865 మంది ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. 235మందికి వైద్య పరీక్షలు చేసి జ్వరంతో పది మంది బాధపడుతున్నట్లు గుర్తించారు. వారికి డెంగ్యూ, మలేరియా, ఆర్‌డీటీ టెస్టులు చేసిం మందులు అందజేశారు. శిబిరంలో వైద్యాధికారులు ప్రేమ్‌సింగ్, రవళి, నవ్యరాణి, దీప్తి, నంద కిశోర్, శ్రావణ్, నవ్య, ఏఎంవో దుర్గారావు, సబ్ యూనిట్ ఆఫీసర్ సాంబయ్య, సూపర్‌వైజర్ దేవేందర్, వెంకన్న, రాజయ్య, హరినాథ్, రమ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన సమావేశ మందిరంలో శుక్రవారం పాలియేటివ్ డే వారోత్సవాలు నిర్వహించగా డీఎంహెచ్‌వో అప్పయ్య హాజరై మాట్లాడారు. అచేతన వ్యాధితో బాధపడుతూ తమ పనులు తాము చేసుకోలేని స్థితిలో ఉన్న వారికి సపర్యలు చేయడం పాలియేటివ్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్, ఆర్ఎంవో డాక్టర్ ప్రవీణ్‌రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్సీడీ డాక్టర్ పవన్, నర్సింగ్ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

ఉరేసుకుని యువతి ఆత్మహత్య

ఏటూరునాగారం, అక్టోబర్ 18 : మండలకేంద్రానికి చెందిన గనపారపు శైలజ (23) శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తండ్రి నాగేశ్వర్‌రావు కొద్ది సంవత్సరాల క్రితం అనారోగ్యంతో చనిపోయాడు. కాగా, తల్లి శారదతో కలిసి ఉంటుంది. సాయంత్రం తల్లి పని నిమిత్తం బయటకు వెళ్లిన సమయంలో శైలజ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఘటనా స్థలాన్ని ఎస్సై తాజుద్దీన్ సందర్శించి వివరాలు సేకరించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

మావోయిస్టుల కదలికలపై నిఘా పెంచాలి

ములుగు జిల్లా ఎస్పీ పీ శబరీష్

ఆయుధాలను పరిశీలిస్తున్న ఎస్పీ శబరీష్

వెంకటాపురం(నూగూరు), అక్టోబర్ 18 : మావోయిస్టు కదలికలపై మరింత నిఘా పెంచాలని జిల్లా ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ అన్నారు. శుక్రవారం వార్షిక తనిఖీల్లో భాగంగా వెంకటాపురం పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి కేసుల నమోదు, వాటి స్థితిగతులను తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఫిర్యాదులు తీసుకున్న వెంటనే రసీదు ఇవ్వాలని, ఎఫ్ఐఆర్ నమోదు కేసుల దర్యాప్తు నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆదేశించారు. రహదారుల వెంట ఇసుక లారీల నిలిపివేతపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. స్టేషన్ ఆవరణలో నమోదు చేసిన, వదిలి వేసిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ ఉద్యోగం బాధ్యతతో కూడినదని, క్రమశిక్షణతో ఉద్యోగం చేయాలని, విధులపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్పీ వెంట సీఐ బండారి కుమార్, ఎస్సై కొప్పుల తిరుపతిరావు, పీఏస్సై ఆంజనేయులు, సిబ్బంది ఉన్నారు.

కాటారం రోడ్లకు రూ.11 కోట్లు మంజూరు

కాటారం, అక్టోబర్ 18 : మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కృషితో కాటారం మండలంలోని ఆయా గ్రామాల్లో నూతన రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.11 కోట్లు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, యూత్ మండలాధ్యక్షుడు చీమల సందీప్, మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య శుక్రవారం తెలిపారు. గ్రామీణ రహదారుల అభివృద్ధి పథకం ద్వారా ఆర్థిక శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్ నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. మండల లంలోని ఒడిపిలవంచ నుంచి గూడూరు గ్రా మం వరకు 2.5 కిలో మీటర్ల రోడ్డుకు రూ.3 కోట్లు, గుండ్రాత్‌పల్లి నుంచి ఊట్లపల్లి పోచమ్మ ఆలయం వరకు 2 కిలోమీటర్ల రోడ్డుకు రూ.2కోట్లు, పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి దామెరకుంట మానేరు వరకు 2 కిలోమీటర్లకు రూ. 2కోట్లు, పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి ధన్వా డ గ్రామం వయా బూడిదిపల్లి వరకు 3.7 కిలో మీటర్లకు రూ.3.95 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. నిధుల మంజూరుకు కృషి చేసిన మంత్రి శ్రీధర్‌బాబుకు మండల ప్రజలు, కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రూప్-3కి జిల్లాలో 17పరీక్షా కేంద్రాలు : కలెక్టర్

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 18 : గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు జిల్లాలో 17 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. శుక్రవారం టీజీపీఎస్సీ కార్యాలయం నుంచి చైర్మన్, సభ్యులు గ్రూప్-3 పరీక్ష నిర్వహణపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా నుంచి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల తోపాటు, పేపర్లు భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూము ఏర్పాటు చేస్తామని తెలిపారు. పటిష్టమైన ఏర్పాట్లు చేయనున్నట్లు వారికి వివరించారు. వీసీలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అదనపు ఏఎస్పీ బోనాల కిషన్, ఆపరేషన్స్ డీఎస్పీ నారాయణ, పరీక్ష పర్యవేక్షణ కో ఆర్డినేటర్ వెంకన్న, అదనపు కో ఆర్డినేటర్ అనిల్‌కుమార్, కలెక్టరేట్ ఏవో ఖాజా మొహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర నివేదికలతో హాజరు కావాలి

శనివారం ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారని, అధికారులు సమగ్ర నివేదికలతో సకాలంలో హాజరు కావాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి సునీతకు ఆయన సూచించారు.

అక్రమంగా రవాణా అవుతున్న పశువుల పట్టివేత

- తరలింపులో మీడియా ముసుగులో ఒకరు కీలక పాత్ర
- రెండు వాహనాలు సీజ్
- ఐదుగురిపై కేసు నమోదు

ఏటూరునాగారం, అక్టోబర్ 18 : ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా 22 పశువులను తరలిస్తుండగా పట్టుకుని రెండు వాహనాలు సీజ్ చేసి ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. శుక్రవారం తెల్లవారుజామున మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఒక కారు వేగంగా వెళుతుందని, అనుమానించి తాము అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ కారు వెనుకాలే మూగ జీవాలతో ఉన్న డీసీఎంకు ఎస్కార్టుగా వెళ్తుందన్నారు. కారులో ఉన్న వారిలో ఒకరు ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తూ ఈ అక్రమ రవాణాలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు తమ విచారణలో వెల్లడైందని, గతంలో కూడా అనేక సార్లు ఇలాంటి అక్రమ రవాణాకు పాల్పడినట్లు ఎస్సై పేర్కొన్నారు. మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన కన్నెబోయిన శ్రీను, ఉచిత శ్రీను, మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన ఆత్కూరి రవీందర్, మండలంలోని దొడ్ల కొత్తూరు గ్రామానికి చెందిన ఇస్లావత్ కుమార్, ములుగు మండలం జంగాలపల్లికి చెందిన కొడాలి కృష్ణలు అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు వెల్లడైందని తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఏపీ 16సీఏ 3656 నంబర్ గల కారు, టీఎస్12 వీటీ 4046 గల డీసీఎం వ్యానును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదుపులోకి తీసుకున్న మూగ జీవాలను గోశాలకు తరలించినట్లు తెలిపారు.

విద్యుత్ కంచె తగిలి రైతు మృతి

మల్హర్, అక్టోబర్ 18 : పంటను అటవీ జంతువుల నుంచి కాపాడుకునేందుకు ఏర్పాటు చేసిన విద్యుత్ కంచెకు ప్రమాదవశాత్తు తగిలి రైతు మృతిచెందాడు. కొయ్యూరు ఎస్సై నరేశ్ కథనం ప్రకారం.. మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన యాదండ్ల గట్టయ్య(50) తన పంటను అడవి పందుల నుంచి రక్షించుకునేందుకు చుట్టూ విద్యుత్ కంచె ఏర